RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 302 పేజీలు - 08 బుధవారం 24 సెప్టెంబర్ 2025



## బిజెపిలో చేరిన నటుడు వరుణ్ సందేశ్ తల్లి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 23:** సినీనటుడు వరుణ్ సందేశ్ తల్లి డాక్టర్ రమణి భాజపాలో చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆమెకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణి మాట్లాడుతూ సమాజసేవ చేయడం అంటే తనకు చాలా ఇష్టమన్నారు. హిందుత్వం అంటే తమ కుటు-ంబానికి ఇష్టమని.. అందుకే భాజపాలో చేరినట్లు-చెప్పారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

**దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న మోహన్‌లాల్**

**ఉత్తమ నటులుగా షారుఖ్ ఖాన్, విక్రాంత్ మస్సే, ఉత్తమ నటిగా రాణి ముఖర్జీలకు అవార్డుల ప్రదానం**




## ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు



**కేంద్రం నిధులు కేటాయించాలి**

**ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు**

**పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క సారలమ్మ**

**ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం : మేడారం పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి**

**అభివృద్ధి పనులపై సమీక్ష**

**తొలి అక్షరం/ములుగు,సెప్టెంబర్ 23:** మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్రం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలు ఈ దేశానికి మూల వాసులని , సమ్మక్క సారలమ్మ జాతర పోరాటా నికి, పౌరుషానికి ప్రతీకలని చెప్పారు. మేడారం ఆలయ అభివృద్ధిలో ఖర్చుకు వెనకాడబోమ న్నారు. ఆలయాన్ని రాతి కట్టడాలతో నిర్మిస్తా మనీ, మహా జాతర నాటికి

మిగతా2లో...

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

- లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేసారు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/ఖమ్మం,సెప్టెంబర్23:** రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కదుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న

మిగతా2లో...



## మేమంతా గిరిజనేతరులమే...

**మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు**

**మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన**

**స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం

మిగతా2లో...

## ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

**కృష్ణా,గోదావరి జలాల వాటాలో రాజీపడం**

**ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ వెల్లడి**




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** కృష్ణా జలాల వివాదంపై ఢిల్లీలో కృష్ణా ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలను వినిపిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ వాదనల వివరాలను వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ మూడు రోజుల పాటు- వాదనలు వినిపిస్తున్నారు. కృష్ణా నది ప్రవాహం, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకు 70 శాతం నీటి వాటా కేటాయించాలని కోరుతున్నామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టిఎంసిల నీటిని కేటాయించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందా లతో తాము ఏకీభవించడం లేదని,

మిగతా2లో...

## పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

**హైకోర్టులో సవాల్ చేసిన ఐఎఎస్ స్మితా సబర్వాల్**




**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 23:** సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర

మిగతా2లో...



## తిరుమల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమం**

**తొలి అక్షరం/తిరుమల, సెప్టెంబర్ 23:** తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు.

మిగతా2లో...

## ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు




## కెటిఆర్‌కు అరుదైన గౌరవం

**తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం**



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 23:**తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ-

మిగతా2లో...

# ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు

(మొదటి పేజీ తరువాయి)

పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షే మం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో మధ్యాహ్నం 12.27 గంటలకు హెలికాప్టర్‌లో సీఎంతో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేరుకోగా.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్, వరంగల్ ఎంపీలు పోరిక బాలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరిష్.. పుష్ప గుచ్ఛాలిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో సీఎం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడ నుంచి గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు సీఎం చేరుకున్నారు. వనదేవతలను దర్శించుకుని, 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం విస్తరణ, పున:నిర్మాణం చేయనున్న పనులను సీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, సీనియర్ అధికారులు, పూజారులతో ఆలయ అభివృద్ధి, విస్తరణ ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్, విస్తరణ డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలకు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి



పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... ఆలయ ఆవరణలోని చెట్లను సంరక్షించుకుంటూనే విస్తరణ ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహా జాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాతి కట్టడాలతో నిర్మాణాలు చేపట్టాలని, ప్రకృతికి దగ్గరగా ఆలయం ఉండేలా చూడాలని సూచించారు. జంపన్న వాగులో నీటి నిల్వలు ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు నిధులు "గ్రీన్ ఛానల్"లో విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాము లైన వారి జన్మ ధన్యమవు తుందని, భక్తితో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం మేడారంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర అని, ఇది తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని సీఎం తెలిపారు. సమ్మక్క, సారలమ్మల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గతంలో తాను ఈ గడ్డ నుంచే పాదయాత్ర ప్రారంభించానని గుర్తు చేసుకున్నారు. మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా కల్పించి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కుంభమేళాకు వేల కోట్లు కేటాయిస్తున్నప్పుడు మేడారం జాతరకు ఎందుకు కేటాయించరని, దీనిపై కిషన్‌రెడ్డి ప్రధానిని ఒప్పించి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడారం మహా జాతరకు మళ్లీ వస్తానని.. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందామని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మేడారం జాతరను పునరుద్ధరించడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.45 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, బాలునాయక్, కడియం శ్రీహరి, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్య, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ పొదెం వీరయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఈవో వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమీషన్

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ హరీష్ రావు



తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 23:నెలల తరబడి రేషన్ కమిషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీష్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్దపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని గుర్తు చేశారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమిషన్‌ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచామని, ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమిషన్‌ను, 1400 రూపాయలకు పెంచామని, 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపామని అన్నారు. కమిషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు- 5 వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు ప్రకటించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

- విచారణకు స్వీకరించిన సిజె ధర్మాసనం




తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 23: తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్ పత్రాల పునర్ మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ-జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్‌మూల్యాంకనం చేయాలని టీ-జీపీఎస్సీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ ఎనిమిది నెలల్లో పక్రియ పూర్తి చేయపోతే మెయిన్స్ మళ్లీ నిర్వహించాలని ఆదేశించారు. దీనిపై గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

## ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ఫైల్ రీఓపెన్ చేసి మొదటి నుంచి వాదనలను వినిపిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అండర్ సెక్షన్ 3 రిఫరెన్స్ పై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, ఫిబ్రవరి నుంచి వాదనలు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం తుది వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఈ వాదనలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే బ్రీఫింగ్ జరిగిందని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం పూర్తిస్థాయిలో పోరాడుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు

తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 23:అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. ఇటీవల అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారిణి అవార్డును సౌమ్య అందుకున్నారు. ఆమె ఆటలో చూపిస్తున్న ప్రతిభను సిఎం ప్రశంసించారు. మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డిని క్రీడాకారిణి సౌమ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్ అథారిటీ- చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్ అథారిటీ- ఎండి సోనీ బాలాదేవి, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.మహ్మద్ అలీ రఫాత్, ప్రధాన కార్యదర్శి పాల్గుణ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. అవార్డుల విజేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ హాజరయ్యారు, మలయాళం సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందజేశారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అలాగే ఉత్తమ నటుడి అవార్డును షారూఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12th ఫెయిల్), ఉత్తమ నటి అవార్డును రాణి ముఖర్జీలకు (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే) అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడుతూ "దాదా ఫాల్కే పురస్కారాన్ని నేను అందుకుంటానని నేను కలలో కూడా ఊహించలేదు. ఇదంతా మ్యాజిక్‌లా అనిపిస్తోంది. ఈ అవార్డు అందుకోవడం గౌరవంగా ఉంది. ఈ పురస్కారం నా ఒక్కడికే కాదు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందుతుంది"అని అన్నారు. ఈ వేడుకలో టాలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రంగా 'భగవంత్ కేసరి' ఎంపిక కాగా దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి పురస్కారాలు స్వీకరించారు. సాయి రాజేష్ (ఉత్తమ స్క్రీన్ ప్లే - బేబీ సినిమా), పివిఎస్ రోహిత్ (ఉత్తమ నేపథ్య గాయకుడు - బేబీ సినిమా), ప్రశాంత్ వర్మ (బెస్ట్ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్ - హనుమాన్ సినిమా), హర్షవర్ధన్ రామేశ్వర్ (ఉత్తమ నేపథ్య సంగీతం - యానిమల్ మూవీ), సుకృతి వేణి(ఉత్తమ బాల నటి - గాంధీ తాత చెట్టు) అవార్డులు అందుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన బలగం సినిమాలోని 'ఊరు పల్లెటూరు' అనే పాటకు ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ జాతీయ అవార్డు అందుకున్నారు. హనుమాన్ సినిమాకు గాను బెస్ట్ యాక్షన్ విభాగంలో స్టంట్ కొరియోగ్రాఫర్లు నందు, పృథ్వీ జాతీయ పురస్కారాలు స్వీకరించారు. వివిధ విభాగాలలో విజేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను అందజేశారు.

## మేమంతా గిరిజనేతరులమే...

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు- సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ-వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు- అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా శ్రీవారి తరఫున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనుల వారు ఆలయ మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలలోని పలు ప్రాంతాలను విద్యుద్దీపాల అలంకరణలతో కళ్లుమిరిమిట్లు- గొలిపేలా తీర్చిదిద్దారు. పూల అలంకరణలు ప్రత్యేక ఆకర్శణగా నిలిచాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలను నేరుగా తిలకించేందుకు భక్తులు భారీగా చేరుకుంటున్నారు.

## కెటిఆర్‌కు అరుదైన గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (÷ఖఈ÷ూఉ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

(మొదటి పేజీ తరువాయి)

తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

# పండుగ ఏర్పాట్లకు నిధులు విడుదల చేయాలి

**- పంచాయితీ కార్యదర్శులు అనేక ఇబ్బందులు పడుతున్నారు...**

**- ఇప్పటికైనా గత బకాయిలు విడుదల చేసి వారిని ఆదుకోవాలి**

**- గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి**



**తొలి అక్షరం/గణపురం:** తెలంగాణలో ఆడబిడ్డలు అత్యంత సంతోషంగా జరుపుకునే పండుగ సద్దుల బతుకమ్మ, మరియు దసరా పండుగ ఏర్పాట్ల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని, గ్రామాల్లో పరిశుద్ధ పనులు, ఇతర పనులు చేయించలేక కార్యదర్శులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గత బకాయిలు చెల్లించి కార్యదర్శులను ఆదుకోవాలని గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు, గణపురం పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తూ పంచాయతీ కార్యదర్శుల పట్ల అనవసర భారం వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని, పని భారంతో అప్పుల బాధతో కొందరు కార్యదర్శులు చనిపోతున్నారని ఇప్పటికైనా వస్తున్న బతుకమ్మ దసరా పండుగ లను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామ పంచాయతీకి పదివేల నుండి లక్ష రూపాయల వరకు ఏర్పాట్ల కోసం నిధులు విడుదల చేయాలని, ఇప్పటివరకు కార్యదర్శులు ఖర్చుపెట్టిన మొత్తం డబ్బులను అందించాలని కార్యదర్శుల పట్ల ప్రభుత్వం మానవత దృక్పథం తో వ్యవహారించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే, జిల్లా కలెక్టర్ మంచి మనస్సుతో స్పందించి మన జిల్లాలో ఉన్నటువంటి గ్రామాలకు జిల్లా మినరల్ ఫండ్ డి ఎం ఎఫ్ టి/ సి ఎస్ ఆర్ నిధుల నుండి డబ్బులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.పండుగ వేళ కార్యదర్శులు అప్పుల పాలు కాకుండా చూడాలని అన్నారు. అలాగే గ్రామాల్లో గ్రామ పంచాయితీ సిబ్బందికి కూడా పండగ పూట ప్రభుత్వం అండగా ఉండాలని పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మైలారం గ్రామంలో ఉచిత ఆయుర్వేద శిబిరం




**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని మైలారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ వారి ఆధ్వర్యంలో 10వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు. ప్రజలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులు సూచనలు తెలియజేశారు. ప్రజలు మరియు భూగోళం కొరకు ఆయుర్వేద అవసరం అనే నినాదంతో ముందుకు సాగుతుంది ఈ మెగా వైద్య ఆరోగ్య శిబిరంలో 425 మందికి మోకాళ్ల నొప్పులు, వంటి నొప్పులు, చర్మ సంబంధిత వ్యాధులకు షుగర్ సంబంధిత వ్యాధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ప్రజలకు యోగా విశిష్టత గురించి తెలియజేశారు. ఈ మెగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో డాక్టర్ తనూజ రాణి డిస్టిక్ కోఆర్డినేటర్, డాక్టర్ సారంగపాణి, డాక్టర్ జగదీష్ కన్నా, డాక్టర్ గీత, ఫార్మసిస్టులు సుమలత, జార్జి రెడ్డి సుమన్, ఎం. సుమన్, యోగ ఇన్స్ట్రక్టర్ విజయ, ఏఎన్ఎం జిల్లా ఎపడమిక్ సభ్యులు తలతోటి పరమేశ్వర్, ఊరుగొండ గోపి, రమేష్ కుమార్, కాపర్తి రాజు, ఆశా కార్యకర్తలు మౌనిక, రమ, సుజాత, ఆరోగ్య కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బిగేక్స్ పత్తి పంట ప్రదర్శన క్షేత్రం







**తొలి అక్షరం/పర్వతగిరి సెప్టెంబర్ 23:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ ఇస్లావత్ తండా గ్రామ రైతు ఇస్లావత్ లాక్యా అను రైతు తనకు ఉండబడిన 10 ఎకరాల వ్యవసాయ భూమిలో రెండు ఎకరాలు టాటా ప్రోడక్ట్ బిగెక్స్ పత్తి వేయడం జరిగినది. వివిధ గ్రామాల రైతుల తో బిగెక్స్ పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది,ఈ పంటను గురించి కంపెనీ వరంగల్ మేనేజర్ ఎం శ్రీధర్ బిగెక్స్ పత్తి రకం అన్ని వాతావరణలకు అనుకూలంగా ఉండి అధిక వర్షాలను తట్టుకోవడంతోపాటు పెద్ద పెద్ద కాయలతో ఐదు పచ్చలు ఉండి ఒక్కొక్క పచ్చలు 8 నుంచి 9 గింజలు ఉంటాయని బరువైన పెద్ద కాయ పతి తీయుటకు చాలా సులభంగా ఉంటుంది పెద్ద కాయలతో దగ్గర దగ్గర కాపు ఉండి పంట తొందరగా రావడంతో గులాబీ రంగు పురుగు నుండి బయటపడుతుందని రెండో పంటకు మొక్కజొన్న వేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని వివరించారు క్షేత్ర ప్రదర్శన లో పర్వతగిరి, ముడుతండ, ఇస్లావత్ తండా, టుక్య తండా, దౌలత్ నగర్, ఏ బి తండా రైతులు పాల్గొన్నారు ఇట్టి పంటను చూసిన రైతులు హర్షం వ్యక్తం చేశారు మరియు కంపెనీ ప్రతినిధి బాధావత్ వీరస్వామి పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీకి నేను హార్హుడినే అంటున్న తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు

**ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:**యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామరోజు వీరాచారి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని కావున నాలాంటి సామాన్యుడికి కాంగ్రెస్ ప్రభుత్వం టికెట్ ఇచ్చి తమ హామీలను నెరవేర్చుకున్నవారు అవుతారని ప్రతికా ద్వార తెలీయజేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగమైనటువంటి ఉద్యమనాయకులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాబట్టి టికెట్ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి విన్నపం చేసుకుంటున్నాను. ఉద్యమకారులకు న్యాయం చేస్తామన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చాం గత బిఆర్ఎస్ పార్టీలా మాట మార్చవద్దని ప్రభుత్వానికి నా చిన్న విన్నపం. ఉద్యమనాయకులకు చట్ట సభల్లో అవకాశం ఇచ్చిన వారవుతారని ఒక సామాజిక తెలంగాణ ఉద్యమకారుడిగా అవేదన వెలిబుచ్చారు. 60 సంవత్సరాలలో ఎవరు సాధించలేని ఘనత మలిదశ తెలంగాణ ఉద్యమకారులం సాధించాం అని నాలాంటి ఒక సామాన్యుడికి అవకాశం ఇవ్వండి అంటున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరంరాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామరోజు వీరాచారి.

# నెక్కొండ ల్యాండ్రీ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా రామారపు రాము



**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ ల్యాండ్రీ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంనెక్కొండ మండల ల్యాండ్రీ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా నెక్కొండకు చెందిన రామారపు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెక్కొండ పట్టణంలో మంగళవారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా రాము, మిగతా కమిటీ బాధ్యులను ఏకగ్రీవంగా ఎనుకున్నారు.కమిటి గౌరవ అధ్యక్షులుగా రామరపు వీరస్వామి, బండి రామస్వామి, ఉపాధ్యక్షులుగా రామారపు శ్రీమన్నారాయణ, రామారపు భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా బండి నరేష్, కోశాధికారిగా పోట్లపల్లి వీరస్వామి, కార్యదర్శులుగా పైండ్ల సురేష్, రాయరాకుల సాంబయ్య, ఆడిటర్లుగా రామారపు విజేందర్, రామారపు విజయ్, ముఖ్య సలహాదారులుగా పైండ్ల కుమారస్వామి, మునుకుంట్ల వెంకన్న, సభ్యులుగా రామారపు రమ, రామారపు యాకమ్మ, పొట్లపల్లి భరత్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాము మాట్లాడుతూ ప్రభుత్వం లాండ్రీ షాపులకు విద్యుత్ ఇస్త్రీ పెట్టెలను ఉచితంగా పంపిణీ చేయడంతోపాటు ప్రభుత్వ రుణాలను అందించి ఆర్థిక తోడ్పాటును అందించాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# హలో జర్నలిస్ట్... చలో కందుకూరు

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడవ మహాసభను జయ ప్రదం చేద్దాం.**

**టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ కార్యదర్శి నరేష్ పిలుపు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 23:** జర్నలిస్టుల ఐక్యతను,వృత్తి గౌరవాన్ని మరింత బలపరచాలంటే సంఘటితంగా ఉండాలని టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ కార్యదర్శి నరేష్ అన్నారు. షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని సమావేశాన్ని నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్తు సంక్షేమ పథకాలు, నైతిక విలువల పరిరక్షణలపై చర్చకు వేదికగా నిలుస్తుంది. జర్నలిస్టుల సమస్యలు.. జర్నలిస్టుల భద్రత మరియు హక్కులు,వేతనాల సమర్థత మరియు ఉద్యోగ భద్రత,వృత్తి నైతికత మరియు సమాజంపై బాధ్యతల పరిరక్షణ,తదితర అంశాలను చర్చించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని పిలునిస్తున్నారు. హలో జర్నలిస్టు... చలో కందుకూరు..అంటూ జర్నలిస్టులందరినీ సమూహబద్ధంగా పాల్గొన్నారు. మన ఐక్యతను,శక్తిని చాటుదామని పిలుపునిచ్చారు. మహాసభలో పాల్గొనడం ద్వారా జర్నలిస్టులు తమ సమస్యలను సమగ్రంగా చర్చించుకోవచ్చు. ప్రభుత్వ ప్రతినిధుల ముందు వృత్తి పరిస్థితులను ముందుగా తెలియజేయవచ్చును.జర్నలిస్టుల ఐక్యతే వారి శక్తి,ఈ మహాసభలో పాల్గొని సమస్యలపై ఏకమై మాట్లాడితే, భవిష్యత్తులో వృత్తి మరింత బలపడుతుంది.ఈ సమావేశంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ కార్యదర్శి డివిజన్ నరేష్, టీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు రాకేష్, భైరమోని మహేష్, సాయి నాథ్ రెడ్డి, ఇక్కబల్, కృష్ణ, ఎస్బి బాలు, దిర్శనం శంకర్,వానరసి జగన్, రవి తేజ,మల్లేష్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత చల్లని దీవెనలు అందరిపై ఉండాలి

**సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్**

**పతాంజలి యోగ సెంటర్ ప్రాంగణంలో దుర్గామాత రెండవ రోజు పూజ కార్యక్రమాలు**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 23:** భక్తులపై దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా పుష్కలంగా ఉంటాయని ఆ తల్లి కరుణ కటాక్షాలతో లోకం సుభిక్షంగా ఉంటుందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు సూర్య టౌన్ రిపోర్టర్ లక్కాకుల రమేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని మల్లికార్జున కాలనీ లో పతాంజలి యోగ సెంటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాలలో రెండవ రోజు పూజ హెూమం కార్యక్రమాల్లో లక్కాకుల రమేష్ కుమార్ భారతీయ దంపతులు అదే విధంగా ఇరువెంటి నవీన్ కుమార్ దంపతులు తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గంలో సకాలంలో వానలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. సమాజంలో అందరూ చల్లగా ఉండాలని అందరూ ఆరోగ్యలతో యోగక్షేమంగా ఉండాలని కోరారు. యోగ పతాంజలి సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలు ఎంతో ఆధ్యాత్మిక చింతనతో ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను తదితరులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు భవానీ యూత్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కబీర్ వద్ద అన్నప్రసాద వితరణ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని దొరవారి ఇంటి ముందు కబ్బీర్ వద్ద భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భవాని దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా నేడు(తేదీ: 24-09-2025 బుదవారం రోజున మధ్యాహ్నం 12 గంటల 35 నిమిషాలకు )అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని భవానీ యూత్ సభ్యులు కోరుతున్నామనీ తెలిపారు.

# చికత్స పొందుతూ మృతి

**తొలి అక్షరం/నర్సింహులపేట సెప్టెంబర్ 23:** మండలంలోని జయపురం గ్రామంలో చికిత్స పొందు ఒకరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై సురేష్ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నెలకుర్తి మోహన్ రెడ్డి (70) భార్య చనిపోయిన నాటినుండి ఒంటరిగా ఇంటివద్దె అంటున్నాడు ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది మంగళవారం పురుగుల మందు త్రాగాడు గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. కాగా ఎంజీఏంలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కుమారుడు మహేందర్ రెడ్డి ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసినట్లుఎస్సై తెలిపారు.

# కారో బార్‌ను విధుల్లోకి తీసుకోవద్దు: గ్రామ ప్రజల డిమాండ్



**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 23:** మండలంలోని నర్సింహాపురం బంజర గ్రామ పంచాయతీలో గతంలో పని చేసిన కారోబార్ ను విధుల్లోకి తీసుకోవద్దని గ్రామానికి చెందిన కొందరు ఎంపీడివో ఆఫీసులో వినతిపత్రం అందజేశారు. గతంలో గ్రామంలో విధులు నిర్వహించిన కారోబార్ వెంకన్న పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి నకిలీ ఇన్సూరెన్స్ క్లయిమ్ లు చేయడం జరిగిందన్నారు. దీనిపై గతంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసి ఎంపీడివో సమక్షంలో గ్రామ సభ నిర్వహించి ఏకగ్రీవ తీర్మానం చేసి తొలగించడం జరిగిందని వారు తెలిపారు ఈ క్రమంలో తిరిగి మరల విధుల్లో చేరెందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని ఎట్టి పరిస్థితుల్లో కారోబారుగా వీధిలోకి తీసుకోకూడదని తెలిపారు కార్యక్రమంలో మారబంగ వీరన్న రవి మహేష్ ఉన్నారు

# దంతాలపల్లిలో బిజెపి ఎంపీ ఈటెల సందడి



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 23:** దంతాలపల్లి మండల కేంద్రంలో బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ కార్యకర్తలతో సందడి చేశారు. అనంతరం ఆయన మండల కేంద్రానికి చెందిన అల్లం సాయికుమార్ ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సాయికుమార్ బిజెపి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ నాయకులు రాణి రెడ్డి మురళి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత పిటి మృతి



**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 23:** మండలంలోని బోట్లాడ గ్రామానికి చెందిన నందారపు రామచంద్రయ్య 82 అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రామచంద్రయ్య గత 18 ఏళ్ల క్రితం రిటైర్డ్ అయ్యి టిఆర్ఎస్ పార్టీలో పని చేస్తున్నారు

# జిఎస్టీ తగ్గించినందుకు మోడీకి పాలాభిషేకం చేసిన మండల బిజెపి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించి పేద ప్రజలకు మేలు చేసినందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఆత్మకూరు(ఎం)మండల బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాగడి మచ్చగిరి,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ,సేవా పక్ష కన్వీనర్ లోడి బద్రి,భూత్ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య, బిజెపి నాయకులు కోరే లక్ష్మణ్, ఎండి అబాస్,ఎలగందుల స్వామి, బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్,బండారు సాయి, తదితరులు పాల్గొన్నారు.



## దుర్గమాత పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శ్రీ దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య-బీర్ల ఫౌండేషన్ చైర్పరసన్ బీర్ల అనిత ఐలయ్య దంపతులు కుటుంబ సమేతంగా పూజలో పాల్గొనడం జరిగింది.

## మంతపురి వాసికి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూనే తనలాగ నిరుపేద కుటుంబం నుండి స్టేట్, సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలకు చదివే ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సైనిక గ్రూప్(టిజీ%ఊ%ఏపీ)వాట్సాప్ మాధ్యమం ద్వారా 8000 మందికి ప్రోత్సాహాన్ని,ఉచిత బుక్స్,షూస్, ట్రైనింగ్ వంటివి ఇస్తూ 175 మందికి ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్నందుకుగాను వారి సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటును కల్పించారు. ఈ అవార్డును యువజన,క్రీడలు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ చేతుల మీదుగా సైనిక గ్రూప్ ఫౌండర్ బండారి ప్రసాద్ ముదిరాజ్ తీసుకోవడం జరిగింది.

## మహిళలకు నెలకు రూ.2,500.. ఎప్పుడంటే?



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23: మహిళలకు నెలకు రూ.2,500.. ఎప్పుడంటే? తెలంగాణలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే 'మహా లక్ష్మి పథకం' ప్రారంభం అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిన్నాయి. సర్పంచ్ ఎన్నికలకు ముందే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ పథకంలో భాగంగా 18 ఏళ్లు నిండిన,55 ఏళ్ల లోపు,పింఛను పొందని తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు ఏటా రూ.30,000 అందుతాయి. రాష్ట్రంలో త్వరలో సర్పంచ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలకు ముందే ఈ పథకాన్ని అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందాలని చూస్తున్నట్లు సమాచారం.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మంగళవారం రోజున ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి,మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ, తదితరులు పాల్గొన్నారు.



## తగ్గించిన జీఎస్టీ ప్రకారం కిరాణా షాపుల్లో వస్తువుల ధరలు తగ్గించాలి

- ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23: 2017 నుండి ప్రజల సొమ్ముని జిఎస్టీ పేరుతో దోచుకున్న కేంద్ర ప్రభుత్వం ఇటీవల జిఎస్టీలో మార్పులు చేసింది,సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి తెచ్చిన నూతన జీఎస్టీ విధానం ప్రకారం, కిరాణా దుకాణాల్లో నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్ చేశారు.ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది.సమావేశంలో కుమార్ మాట్లాడుతూ గత 8ఏళ్లుగా ప్రజలపై జిఎస్టీ పేరుతో ఆర్థిక భారం మోపి,జనాల శ్రమను దోచుకున్న కేంద్ర ప్రభుత్వం,గత వారం జిఎస్టీలో కొన్ని మార్పులు తీసుకువచ్చిందని, బీజేపీ వాళ్ళు తీసుకువచ్చిన జిఎస్టీ విధానం వాళ్లే తగ్గించి ఇవాళ ప్రజలకు ఏదో మేలు చేసాం అని ప్రచారాలు నిర్వహిస్తున్నారని, ఇవాళ ప్రజలకు మేలు చేసాం అని చెప్పడం అంటే ఈ 8ఏళ్లుగా ప్రజలను దోచుకున్నామని చెప్పడమే అని, దానికి ముందుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు.మరోవైపు 18శాతం, 12శాతం ఉన్న వస్తువులను 5శాతానికి, 5శాతం ఉన్న వాటిని సున్నా శాతానికి జిఎస్టీ తగ్గించినట్టుగా కేంద్రం ప్రకటించిందని,ఇన్నాళ్లు దోపిడీకి గురైన ప్రజలకు ఈ కొత్త జీఎస్టీ రేట్ల వల్ల కొంత ఆర్థికంగా మేలు జరుగుతుందని భావిస్తే, వ్యాపారులు మాత్రం ఆ ప్రయోజనాన్ని వినియోగదారులకు చేరవేయడం లేదని ఆయన ఆరోపించారు. పన్నులను తగ్గించడం ప్రజలకు ఉపయోగపడే విషయం అయినా, వ్యాపారులు అందుకు అనుగుణంగా ధరలు తగ్గించడం లేదనీ, ఇంకా పాత రేట్లకే వస్తువులను అమ్ముతున్నారని, దసరా పండుగ కూడా వస్తున్నందున ప్రజలు పెద్ద ఎత్తున కిరాణా వస్తువులు కొనే అవకాశం ఉందని, వ్యాపారులు రేట్లు తగ్గించకపోవడం వల్ల ప్రజలంతా నష్టపోయే ప్రమాదం ఉందని, ఈ ధరల తగ్గింపు వల్ల సాధారణ మరియు మధ్యతరగతి,పేద ప్రజలకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని, కాబట్టి వ్యాపారులు నిబంధనలకు కట్టుబడి ధరలను తగ్గించి సహకరించాలని బేజాడి కుమార్ విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో, పి.వై.ఎల్. తరపున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మరుజొడు సిద్దేశ్వర్, కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్దులు ,చెకిలంవెంకటేష్, సహాయ కార్యదర్శి వడ్లకొండ నాగరాజు, చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు కుండే బీరయ్య, చెకిలం కుమారస్వామి,దడిగే కృష్ణ, ఆకుల కృష్ణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరి దేవిగా పూజలు అందుకున్న చిన్నారు





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23 :యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్లో గాదెనబోయిన హేమలత, నాగరాజు దంపతుల ఇంటిలో బాలాదేవి పూజను మంగళవారం అత్యంత భక్తి, శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవదుర్గలకు ప్రతీకగా 9 మంది చిన్నారులను ఒక దగ్గర కూర్చోబెట్టి నూతన వస్త్రాలు అందజేశారు.కాళ్లకు పసుపు,నుదుట తిలకం దిద్ది అనంతరం వారికి ఇష్టమైన స్వీట్లను,తినుబండారాలను,ఆట వస్తువులను,అలంకరణ సామాగ్రిని,నోట్ బుక్స్ ను బహుమతులుగా అందజేసి వారిని ఆనందింప చేశారు. అమ్మలు మీకు సంతోషమేనా...? అని ప్రశ్నించి... మాకు సంతోషమే అని చిన్నారులతో నవ్వుతూ సమాధానం చెప్పించారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన మంగళవారం ఈ బాలాదేవి పూజ జరుగుతుందని పండితులు చెప్పిన విధంగా తాము తమ ఇంట్లో చిన్నారులను అమ్మవార్లుగా భావించి పూజలు చేశామని చెప్పారు.ఈ పూజ చేసిన వారికి సకల శుభాలు కలుగుతాయని వేద పండితులు తెలిపారని వారు పేర్కొన్నారు.2 సంవత్సరాల వయస్సు నుండి 10 సంవత్సరాల వయస్సు ఉన్న ఆడపిల్లలందరికీ ఈ పూజ చేయవచ్చని అన్నారు.రెండు సంవత్సరాలు ఉన్న ఆడపిల్లకు పూజ చేస్తే కుమారి పూజ అని,3 సంవత్సరాల ఆడపిల్లకు పూజ చేస్తే త్రిమూర్తి పూజ అని,4 సంవత్సరాల ఆడపిల్లలకు పూజ చేస్తే కళ్యాణి పూజ అని,5 సంవత్సరాల ఆడపిల్లలకు పూజ చేస్తే రోహిణి పూజ అని,6 సంవత్సరాల ఆడపిల్లకు పూజ చేస్తే కాళికా పూజా అని,7 సంవత్సరాల ఆడపిల్లలకు పూజ చేస్తే చండికా పూజ అని,8 సంవత్సరాల ఆడపిల్లకు పూజ చేస్తే శాంభవి పూజ అని,9 సంవత్సరాల ఆడపిల్లకు పూజ చేస్తే దుర్గాపూజ అని,10 సంవత్సరాలు వయసు ఉన్న ఆడపిల్లకు పూజ చేస్తే సుభద్ర పూజ అని పండితులు తమకు వివరించినట్లు తెలిపారు. ఇటువంటి పూజా కార్యక్రమాలతో ఆడ పిల్లలంటే సమాజంలో చిన్న చూపు తగ్గి ప్రజల్లో భక్తి భావం పెంపొందడానికి ఈ బాలాదేవి పూజ ఎంతగానో దోహదపడుతుందని తాము భావిస్తున్నామని అన్నారు. ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు ఈ పూజ చేసి చిన్నారుల సంతోషానికి కారణం కావాలని అన్నారు.ప్రజలందరూ సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని హేమలత, నాగరాజులు ఆకాంక్షించారు.భవాని చిన్నారులు (నవ దుర్గలు)గాదెనబోయిన సాయి నక్షత్ర,ఎడ్ల అద్విక ఆనందిని,ఎడ్ల అర్జున్ శర్వరి, బంధారపు చరిష్మా,పురుగుల వినూత్న,పురుగుల యెషిక, అవిశెట్టి శ్రీ నిత్య,కొప్పుల ఉదయశ్రీ,కన్నె భాను శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచిత న్యాయ సలహాలపై అవగాహన

### కలిపించిన ప్యారా లీగల్ వాలంటిర్ కానుగంటి శ్రీశైలం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున హాజరైన రైతులకు ఉచిత న్యాయ సలహాలు ఇవ్వడం జరిగింది. ఒక రైతు నాకు ఫీజులు చెల్లించే స్థోమతా లేదు అలాంటప్పుడు కోర్ట్ల కేసు వాదించడానికి ఎలాంటి ఫ్రీ సర్వీసు ఉన్నాయా అడిగాడు అవును ఆంధ్ర తెలంగాణ రాష్ట్రంలో లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా మీరు ఉచిత న్యాయ సహాయము పొందవచ్చునని ప్యారా లీగల్ వాలంటిర్ కానగంటి శ్రీశైలం తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ప్రతి దుకాణం ముందు జీఎస్టీ పట్టిక పెట్టాలి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం బీజేపీ మండల ఉపాధ్యక్షులు లేల్లెల బాల నర్సయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలలో భాగంగా రెండు స్లాబుల విధానం (18% మరియు 5%)సెప్టెంబరు 22వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో అనేక వస్తువులపై జీరో శాతం జీఎస్టీ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ప్రజలకు గొప్ప శుభవార్తగా నిలిచింది. ఈ నిర్ణయం ద్వారా ప్రజలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడం, వినియోగదారులకు ప్రత్యక్ష లాభం చేకూర్చడం కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.ఈ ప్రయోజనం ప్రతి ఒక్కరికీ చేరువ కావాలంటే ప్రతి షాప్ లోనూ తగ్గిన జీఎస్టీ వివరాలను స్పష్టంగా లిస్టు రూపంలో ప్రదర్శించడం తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. వ్యవసాయ రంగం, సేవా రంగం,మధ్యతరగతి కుటుంబాలు, విద్యార్థులు వంటి విభిన్న వర్గాల అవసరాలపై జీఎస్టీ తగ్గించడం ద్వారా పెద్ద ఎత్తున ఉపశమనం కలిగించనుంది. వ్యవసాయానికి సంబంధించిన పరికరాలు ఇన్సూరెన్స్ పాలసీలు, మధ్యతరగతి కుటుంబాలు వాడే ఫ్రిజ్లు, ఏసీలు, చిన్న కార్లు, విద్యార్థులు వాడే పెన్సిల్స్, ఎరేజర్లు, రబ్బర్లు, బిస్కెట్లు వంటివి తగ్గిన జీఎస్టీ జాబితాలో ఉన్నాయి.ఈ సందర్భంగా కేంద్రంలోని మంచి నిర్ణయాన్ని ప్రజలకు చేరువ చేయడంలో ప్రతి దుకాణదారుడు భాగస్వామి కావాలి.షాప్ యజమానులు తగ్గిన జీఎస్టీ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించి వినియోగదారులకు తెలియజేయాలి. ప్రజలకు ఈ అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి దేశ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ జీఎస్టీ తగ్గింపులు దేశ ప్రజలందరికీ దసరా, దీపావళి కానుకల వంటివి,పండగ సంబరాలను మరింత ఆనందంగా మండల ప్రజలు దసరా దీపావళి పండుగలు జరుపుకోవాలని అన్నారు.

## బీర్ల చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన రైతులు, మత్స్యకారులు





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో జలయజ్ఞంలో భాగంగా అశ్వరాయపల్లి ప్రాజెక్టు నుండి టంగుటూరు చెరువు నిండి అలుగు పోసి శారాజిపేట గ్రామం అడ్లూరు చెరువు 250 ఎకరాల నిండి అలుగు పోయడంతో తూర్పుగూడెం చెరువు నిండి అలుగు పోయడం జరిగింది . చెరువులో పూజలు చేస్తూ గ్రామ ప్రజలు రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి రైతులు మత్స్య కార్మికులు గ్రామ ప్రజలు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని మురళి,మాజీ సర్పంచ్ వంగాల శ్రీశైలం,మత్స్య శాఖ అధ్యక్షులు తమ్మలి సత్యనారాయణ,బండి రాములు, చంద్రగిరి బాలయ్య,వంగాల బాలయ్య,ఏదుల రాములు, ఏదుల నరసింహులు,సుదగాని సురేష్,మాదాని దొరినిస్, బల్తరాజు,ఎంద్రు వెంకటేష్, కాటిన్నయ్య,అందె నరేష్,దూపటి మల్లేష్,బండి శేఖర్,చంద్రగిరి ఎలందర్,తమలి వంశీ,అందె నిఖిల్,అందె నర్సింగ్ రావు, నోముల శివ,ఆలేరు మండల ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేరు మండల సోషల్ మీడియా కన్వీనర్ అందె అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## 25న యాదగిరిగుట్టకు మాజీ మంత్రి హరీశ్ రావు

### స్వామివారి గిరిప్రదక్షిణలో పాల్గొననున్న సిద్దిపేట ఎమ్మెల్యే

### మీడియాతో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీయాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో సెప్టెంబరు 25వ తేదీన నిర్వహించే గిరిప్రదక్షిణలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు పాల్గొననున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలో మీడియాతో మాట్లాడారు. గురువారం తెల్లవారుజామునే 5 గంటలకు గిరిప్రదక్షిణలో పాల్గొని పాదయాత్రగా కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్రెడ్డి పాల్గొంటారని తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు,విద్యార్థి,యువజన విభాగం నాయకులు,నార్మూల్ డైరక్టర్లు,పాల సంఘం చైర్మన్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి,బీఆర్ఎస్ బీసీ విభాగం మండలాధ్యక్షుడు కవిడే మహేందర్,మాజీ కౌన్సిలర్ బూడిద సురేందర్,కర్రె చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ బీర్ల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 24 ఏళ్లలో మోదీ ఒక్క రోజు సెలవూ తీసుకోలేదు: కేంద్ర హోంమంత్రి అమిత్ షా



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:గత24 ఏళ్లలో ఒక్క రోజు కూడా మోదీ సెలవు తీసుకోలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.గుజరాత్ ముఖ్యమంత్రిగా దేశ ప్రధానిగా24 సంవత్సరాల పరిపాలనలో ఒక్కరోజు సెలవు తీసుకొని నాయకుడు మన నిత్యయవ్వన టీనేజ్ కుర్రాడు మన ప్రియతమ ప్రధాని మోదీ మోడీ మోదీ ఇది ఒక ప్రపంచ రికార్డు దీన్ని బ్రేక్ చేసే నాయకుడు ప్రపంచంలోనే ఎవరూ లేరు భవిష్యత్తులో రారు తన మాతృమూర్తి మరణించిన రోజు కూడా సెలవు తీసుకోలేదు మోదీని విమర్శించే వారు గుర్తించుకోండి మన భారత దేశంలోనే ఏ రాజకీయ పార్టీలోని నాయకుడైన ఈ విధంగా పనిచేశారా కాదు కాదు ప్రపంచంలోనే ఏ రాజకీయ పార్టీ నాయకుడైన సెలవు తీసుకోకుండా దేశం కోసం ధర్మం కోసం భద్రత కోసం భవిష్యత్తు కోసం అభివృద్ధి కోసం పట్టుదలతో పని చేసారా మోడీ లాంటి నాయకుడు భారతీయులకు దొరకడం మన భారతీయుడు చేసుకున్న పుణ్య ఫలితం ఇప్పటికైనా మోడీని విమర్శించడం మాని సపోర్ట్ చేయడం నేర్చుకోండి దటీజ్ మోడీ

## మదనపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయో స్థానిక తహసీల్దార్ ని అడిగి తెలుసుకున్నారు.అన్ని ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయ,వాటి బిల్లులు ఎప్పటికప్పుడు లబ్ధిదారుల అకౌంట్లలో పడుతున్నాయా లేద చెక్ చేయాలి అని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న గౌరమ్మ ఇంటి పనులను పరిశీలించారు.ఇసుక ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుంది అని చెప్పారు,ఇటుక ఎంతకి కొనుగోలు చేశారు,మేస్త్రీ కట్టడానికి ఎంత మాట్లాడారు అని అడిగారు.ఇంటి పని పూర్తి స్లాబ్ వరకు అయిపోయింది.ఇంకా చిన్న చిన్న పనులు ఉన్నాయి కాబట్టి అవి కూడా త్వరగా పూర్తి చేసుకోవాలి అని తెలిపారు. ఎపుడు గృహప్రవేశం అని అడిగారు.దసరకి గృహప్రవేశం చేసుకుంటాం. స్థానిక ఎమ్మెల్యే గృహప్రవేశానికి వస్తాము అని చెప్పారు అని లబ్ధిదారురాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండలం తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రుణమాఫీ అమలు చేయుటకు ఎమ్మార్వోకి వినతి



తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 23:సిల్క్ నూలు ధరలు విపరీతంగా పెరిగిన గిట్టుబాటు ధర లేక ప్రభుత్వం ప్రభుత్వ సహకారం చేనేత నమ్ముకున్న మేము అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాము రాష్ట్ర ప్రభుత్వము 14 నెలల క్రితం చేనేత రుణమాఫీ ప్రకటించి ఇప్పటికీ వరకు రుణమాఫీ ని అమలు చేయకపోవడం వల్ల బ్యాంకర్లు మూడు నెలలకు లక్ష పైన ఉన్న రుణమాఫీ కట్టండి మిగతా రూపాయలు ప్రభుత్వం మాఫీ చేస్తానని చెప్పినప్పటి నుండి ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి లక్ష పైన ఉన్న రుణాన్ని బ్యాంకర్లకు చెల్లించడం జరిగింది అయినా కూడా ఇప్పటివరకు లక్షలు ఉన్నటువంటి రుణాన్ని మాఫీ చేయకపోవడం ఒకవైపు నేసిన వస్త్రాలు గిట్టుబాటు లేక ఇక్కడ బ్యాంకర్లు ఒత్తిడికి తట్టుకోలేక ఇప్పటికే జిల్లాలో ఇద్దరు చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి రుణమాఫీని అమలు చేసి చేనేత కార్మికుల ఆత్మహత్యలను ఆపవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాపోలు సత్యనారాయణ చేనేత జన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు మిరియాల నాగార్జున ఉపాధ్యక్షులుతెలిపినారుఈ కార్యక్రమంలో అంజయ్య కేశవులుతదితరులు పాల్గొన్నారు

## హాలియాలో గర్జించిన గ్రామీణ వైద్యులు

**● గ్రామీణ వైద్యుల పై దాడులు నిలిపివేయాలి : సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ● ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి టైంలో కూడా గ్రామీణ వైద్యులు గ్రామాలలోనే సేవలందించారు**



తొలి అక్షరం/మిర్యాలగూడ, సెప్టెంబర్ 23: గ్రామీణ ప్రాంతాలలో మారుమూల ప్రాంతాలలో, ఏజెన్సీ ఏరియాలలో, రాత్రనకా పగలనకా, ఎండనక, వాననక , వైద్యం చేసేవాడు డబ్బులు ఇచ్చినా ఇయ్యకున్నా పిలిస్తే పలికేవాడు, ఆపదంటే ఆదరించేవాడు, ఇంటికి వెళ్లి వైద్యం చేసేవాడు, గ్రామీణ వైద్యుడు పల్లెలో ఎలాంటి ప్రాబ్లం వచ్చిన పరిమిత పద్ధతులలో వైద్యం చేస్తున్నాడు. కానీ దోచుకోవట్లేదు. పది రూపాయలు 20 రూపాయలకు వైద్యం చేస్తున్నాడు. కానీ ఎంబిబిఎస్ డాక్టర్లు ప్రభుత్వ ఉద్యోగం ఉండి కూడా ప్రైవేటు హాస్పిటల్ పెట్టుకుంటూ వేలకు వేలు ఫీజులు వసూలు వసూలు చేస్తున్నారా ఏమన్నా ఆర్ఎంపీలు., కార్పొరేట్ హాస్పిటల్ ఏమన్నా పెట్టుకున్నారా. మా పొట్ట ఎందుకండి కొట్టేది మేము పేదరికం నుంచి వచ్చిన వాళ్ళం కష్టసుఖాలు తెలిసిన వాళ్ళం మీలాగా ఏసీలలో కూర్చునే వాళ్ళం కాదు మేము. దయచేసి మా మీద దాడులు ఆపండి. మారుమూల ప్రాంతాలలో ప్రజలకు సేవలు చేస్తున్నాం.

## మతాలు వేరైనా అన్నింటి సారం ఒక్కటే... అందరి దేవుడు ఒక్కడే

**సేవాలాల్ మహారాజ్ మరియమ్మ దేవి మాల ధారణ చేసిన స్వాములకు అన్నదానం చేసిన తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. ముస్తఫా**





తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 23: షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండల కేంద్రం వెలిజెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎనగడ్డ తండా లో గల సేవాలాల్ మహారాజ్ మరియు మరియమ్మ దేవి దేవాలయంలో ఆంగోత్ తార్యా పూజారి స్వామి మరియు గురుస్వామి ఆంగోత్ శ్రీను నాయక్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ముస్తఫా అనంతరం అమ్మవారి మాల ధారణ చేసిన స్వాములకు మరియు భక్తులకు అన్నదానం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ మరియమ్మ దేవి ఆశీర్వాదాలు ఎల్లప్పుడు గౌరవనీయులు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారిపై ఉండాలని కోరుకుంటున్నాను. అందరూ దేవుడు ఒక్కడే అని అందరూ కలిసిమెలిసి పండగలు చేసుకోవాలని. హిందూ ముస్లింలు అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉండాలని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన సేవాలాల్ మహారాజ్ మరియమ్మ దేవి ఆలయ కమిటీ వారికి గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు నేనావత్ రాజేష్, ఉపాధ్యక్షుడు ఆంగోత్ రవి, స్వాములు ఆంగోత్ రమేష్, ఆంగోత్ రవి, సభావాత్ శీను, ఆంగోత్ వినోద్, ఆంగోత్ రాహుల్, విస్లావత్ వినోద్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గొలనుకొండ పల్లె దవాఖానను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:వైద్యులు,సిబ్బంది,పేషెంట్ లకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు. మంగళవారం ఆలేరు మండలం గోలన్ కొండ గ్రామంలో పల్లె దవాఖానను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.రోజు ఓపి ఎంత మంది పేషెంట్లు వస్తున్నారని, వచ్చే పేషెంట్లు ఏ ఇబ్బందులతో వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇటీవల జిల్లాలో లో భారీగా వర్షాలు కురిసాయని, ఆసుపత్రికి వచ్చిన వారిలో ఏమైనా విష జ్వరాల విషయంపై ఆరా తీసారు.ఈ నెలలో ఎన్ని ఈడిడిలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ(మంగళవారం)రోజు ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఈ దవాఖానకి సంబందించిన గర్భిణి డెలివరీ అయింది అని ఎం ఎల్ ఎచ్ పి తెలిపారు.రెగ్యులర్ గా గర్భిణి స్త్రీలకి చెకప్ చేస్తున్నారా,పిల్లలకి వ్యాక్సిన్ టైంకి వ్యాక్సిన్ వేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఈ పల్లె దావఖానా పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ధ్వంసమైన రోడ్లను వెంటనే మరమత్తు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో 26న జరిగే ఆర్ఎ బి కార్యాలయం ముట్టడి జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**




తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 23: మండల వ్యాప్తంగా అధ్వానంగా ఆర్%ఆ%బి రోడ్లను వెంటనే మరమ్మత్తు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగే ఆర్%ఆ%బి కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో బలుగూరి అంజయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ ధ్వంసమై గుంతల మయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నవి. ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నవి, సిపిఎం ఆధ్వర్యంలో గత ఆరు నెలల నుండి దశలవారీగా అనేక ఉద్యమాలు నిర్వహించిన ప్రజల స్వచ్ఛందంగా వచ్చి నిరసనలు తెలిపిన ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేదు. ఎక్కడ కూడా తట్టడు మట్టి పోసిన దాఖలాలు లేవు. కనీసం తక్షణం చేయాల్సిన మరమ్మత్తులు కూడా చేయకపోవడంతో ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్రజల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం వెంటనే కదలి ధ్వంసమైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ముట్టడికి మండల వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి,బోయిని ఆనంద్, కందుల హనుమంతు,జంపాల అండాలు, మండల కమిటి సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు,ఆవనగంటి నగేష్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ కుమార్,బోడిగే రజిత,శాఖ కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్,మునికుంట్ల లెనిన్, కునూరు మల్లేశం,శానగొండ వెంకటేశ్వర్లు,గుండాల ప్రసాద్, పావిరాల మత్యగిరి,గంగదేవి అంజయ్య,జోగుల ధనలక్ష్మి,కన్నెబోయిన యాదయ్య,కొమ్ము అంజమ్మ,శానాగొండ రాము, పుట్టల ఉదయ్ కుమార్, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ రికవరీ చేయడంలో బాధ్యతగా వహించిన పోలీసులు

**అభినందించిన రామన్నపేట సీఐ ఎన్ వెంకటేశ్వర్లు**



తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 23:నూతన సాంకేతిక పరిజ్ఞానం (సిఈఐఆర్)తో పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో రామన్నపేట పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి సాల్వేరు అశోక్ అనే వ్యక్తి బస్సులో ప్రయాణిస్తుండగా ఫోను పోగొట్టుకున్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించి, ఆయన తమ ఫోన్ పోయిందని ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన రామన్నపేట పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ (సీఈఐఆర్) అప్లికేషన్ ఉపయోగించి పోయిన సెల్ఫోను వెతికి పట్టుకున్నారు. ఈ క్రమంలో సాల్వేరు అశోక్ బాధితునికి మంగళవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఫోన్ ను స్వయంగా సిఐ వెంకటేశ్వర్లు అందజేశారు. ఫోన్ రికవరీ చేయడంలో బాధ్యతగా వ్యవహరించిన పోలిస్ టి.ప్రవీన్ కుమార్, వై.ప్రశాంత్ లను సిఐ అభినందించారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న నల్గొండ జిల్లా పోలీసులు

**● జిల్లా ఎస్పీ, శరత్ చంద్ర పవార్**



తొలి అక్షరం/ మిర్యాలగూడ,సెప్టెంబర్ 23: ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు, వారినుండి 66,50 లక్షల నగదు, ఒక బైక్, స్క్రూ డ్రైవరు, సుత్తి మరియు మూడు సెల్ ఫోన్లు మరియు డబ్బు తగ్గిచుటకు వాడిన నల్లటి బ్యాగ్ ను కూడా స్వాధీనం చేసుకోనైనది.తేదీ 05/06.09.2025 నాడు రాత్రి నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎ టౌన్ పోలీసు స్టేషన్ పరిది లో గల వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ లో జరిగిన దొంగతనం కేస్ లో 80 లక్షల రూపాయల చోరి సంఘటనితో జిల్లాలో సంచలనం కలిగించినది. ఇట్టి కేసులో ఎలాంటి ఆధారాలు దొరకకుండా నేరస్థులు జాగ్రతలు తీసుకున్నారు.భారి దొంగతనం కేస్ 'ను లెంజ్ గా తీసుకున్న నల్గొండ జిల్లా పోలీసులు, నల్లగొండ జిల్లా శ్రీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో మిర్యాలగూడ రాజశేఖర రాజు గారి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ శ్రీ జితేంద్ర రెడ్డి మిర్యాలగూడ ఎ టౌన్ అన్స్పెక్టర్ శ్రీ. నాగభూషణ రావు, హాలియా సి. సతీ పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఎం మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మను ఆట పాటలతో కొలిచి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య కార్యదర్శి మండల సమాఖ్య అధ్యక్షురాలు రచ్చ పల్లవి, మండల సమాఖ్య కార్యదర్శి మాధవి,కోశాధికారి కవిత, స్వరూప, రజిత,శిరీష,స్వప్న, శ్యామల,సరిత,సునీత,భాగ్యలక్ష్మీ, సూరమంభ, నిర్మల,జయమ్మ, తిమ్మాపూరం గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు కోస్న పావని, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**బహుమతులు అందజేసిన రామన్నపేట సిపిడిఓ వి .వెంకటరమణ**





తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 23:రామన్నపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి సీడీపీఓ వి వెంకటరమణ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగినాయి ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ పరిధిలోని నాలుగు మండలాల అంగన్వాడీ టీచర్స్ బతుకమ్మ లతో వచ్చి ఎంతో ఉత్సాహం గా పాల్గొనడం జరిగింది. సీడీపీఓ బహుమతులు ఇచ్చి ప్రోత్సహించడం జరిగింది. ఏసీడీపీఓ సమీరా మీర్జా సూపర్వైజర్సఅంగన్వాడీ టీచర్స్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది

## రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు: కొండూరు శంకర్ భవాని



తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 23:రామన్నపేట మండలం ఎన్నారం గ్రామంలో రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవి రూపంలో అమ్మవారు దర్శనం ఇచ్చారుకొండూరు శంకర్ భవాని ఆధ్వర్యంలో జరిగినటువంటి దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అవతారం అయినటువంటి గాయత్రీ దేవి అలంకారాన్ని గ్రామ ప్రజలు భవానీలు మరియు జెల్లా ఉప్పలయ్య దంపతులు కుటుంబ సమేతంగా పూజలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సునీల్ నరేష్ పరమేష్ పరమేష్ గ్రామ పెద్దలు మహిళలు భవానీలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీగాయత్రీదేవి అవతారంలో రెండవ రోజున అమ్మవారు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబర్ 23: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రులలో రెండవ రోజు శ్రీగాయత్రీ దేవి రూపంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఏనుగు సుగంధినీ-సురేందర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగుతున్నటువంటి దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అవతారం అయినటువంటి శ్రీగాయత్రీ దేవి అలంకారాన్ని ఏనుగు సుగంధినీ-సురేందర్ రెడ్డి దంపతులు పూజలో పాల్గొన్నారు.మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మాజీ ఎంపిపి ప్రతికంఠం హేమలత రాజు, గ్రామ పెద్దలు, మహిళలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## కళ్లెం ధనోజను అభినందించిన డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 23:** జాతీయ కళా రత్న తెలంగాణ ఐకాన్ అవార్డును పట్టణ కేంద్రానికి చెందిన కళ్లెం ధనోజ అందుకున్నారు. సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన వసుంధర వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన జాతీయ స్ఫూర్తి పురస్కార ప్రధాన ఉత్సవంలో భాగంగా రావి ఆకులపై వేసిన చిత్రాలకు గాను ధనోజను ఈ అవార్డును వరించింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు, ప్రముఖ కవి, విమర్శకుడు, అనువాదకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఈ అవార్డును ధనోజాకు అందించారు. పలువురు దనోజాను అభినందించారు.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అన్నదాన కార్యక్రమం

### పాల్గొన్న ప్రజల మనిషి రాజన్న దంపతులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కేపిఆర్ కాలనీలో రెండవ రోజు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరయ్యారు అన్నదానం చేశారు. కాలనీ అధ్యక్షుడు ఫరీద్, శ్రీనివాస్ రెడ్డి, ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత, రజిత పెద్ద సంఖ్యలో గ్లోబల్ ఫ్యామిలీ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## అశోక్ సర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 23:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తొమ్మిది రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ ఆరోగ్యం క్షీణించడం తో ఉస్మానియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న అశోక్ ని పరామర్శించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే లు కంచర్ల భూపాల్ రెడ్డి , రవీంద్ర కుమార్ నాయక్ , టిఆర్ఎస్ వై రాష్ట్ర నాయకులు వల్లమల్ల కృష్ణ, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్ కడారి స్వామి యాదవ్, టిఆర్ఎస్వి నాయకులు అవినాష్, శ్రీకాంత్, గ్రూప్ వన్ నాయకులు , మోతీలాల్, రవి మరియు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## వనదేవతల సన్నిధిలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:** ముఖ్యమంత్రి మేడారం పర్యటనలో భాగంగా ఉమ్మడి జిల్లా ఎంపీ,ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి. తెలంగాణ కుంభమేళగా పేరుగాంచిన మేడారం జాతర అభివృద్ధి,ఆలయ విస్తరణ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు దానసరి అనసూయ సీతక్క,కొండ సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ పర్యటించారు.



# భాగ్యనగర్ కాలనీకి మహర్దశ.!

- ఎమ్మెల్యే శంకర్ చొరవతో తీరినా ఇబ్బందులు.
- హర్షం వ్యక్తం చేస్తున్న భాగ్యనగర్ కాలనీ వాసులు.
- ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాలనీ ప్రజలు,నాయకులు.!





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 23:** గత పది సంవత్సరాలనుండి అభివృద్ధికి దూరంగా ఉన్న కాలనీకి ప్రస్తుతం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఇబ్బందులు తిరినట్లేనని గ్రంధాలయ జాయింట్ సెక్రటరీ,భాగ్యనగర్ కాలనీకి చెందిన కత్తి చంద్రశేఖప్ప,బీసీ సేన నాయకులు మేకల వెంకటేష్,చందులాల్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలోని భాగ్యనగర్ కాలనీలో సీసీ రోడ్డు లేక అటు రవాణాకు ఇటు వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కరంగా మారడంతో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే శంకర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసి పూర్తి చేయడం జరిగింది.ఇందులో భాగంగా మంగళవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొంకల్ల చెన్నయ్య తో కలసి సీసీ రోడ్డును పరిశీలించి,కాలనీ వాసులు ఆనందం వక్తం చేసారు.ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మీడియా ద్వారా మాట్లాడుతూ,,,కాలనీలో గతంలో రోడ్డు లేక రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి అనేక ఇబ్బందులు పడ్డామని నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్ సహకారంతో నేడు ఇబ్బంది తీరిందని, అభివృద్ధి కోసం కృషి చేసిన ఎమ్మెల్యే శంకర్ కు రుణపడి ఉంటామని అన్నారు.భాగ్యనగర్ కాలనీ అభివృద్ధికి సహకరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,ఖదీర్,కొంకల్ల చెన్నయ్య, అగ్గనూరు బస్వం అప్ప, తంగేడు పల్లి శంకర్, మేకల వెంకటేష్,చందులాల్,జామాల్పుర్ భీమరెడ్డి,నవీన్,చెవుల పల్లి విష్ణు లకు కాలనీ వాసులు,ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పిల్లి కుంట తండా అంగన్వాడిలో పోషణ మాసంలో అవగాహన

### స్వదేశీ బొమ్మలు, వంటకాలకు ప్రాధాన్యం





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 23:** రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం వెలిజర్ల సెక్టార్‌లోని,పిల్లి కుంట తండా అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ లో భాగంగా పోషణ మాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు, కిశోర బాలికలకు పోషకాహారం ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు. అలాగే స్వదేశీ బొమ్మలు, వంటకాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ అవి పిల్లల ఆరోగ్యకరమైన అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ కే. సుజాత, ఆశావర్కర్ పి. శ్రీణిత, ఆయమ్మ పి. సువాలి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లులు, కిశోర బాలికలు ఉత్సాహంగా పాల్గొని పోషణ మాసం కార్యక్రమాన్ని మరింత ప్రాముఖ్యం చేకూర్చారు.

# దేవి నవరాత్రి వేడుకలకు విజయ్ దేవరకొండకు ప్రత్యేక ఆహ్వానం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),సెప్టెంబర్23:** ప్రముఖ సినీ నటుడు,యూత్ ఐకాన్ విజయ్ దేవరకొండకు దేవి నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా ప్రత్యేక ఆహ్వానం అందింది. బర్కత్‌పురలో ఏటా అత్యంత వైభవంగా జరిగే దుర్గా పూజ, దసరా వేడుకల్లో పాల్గొనాలని నిర్వాహకులు ఆయన్ను కోరారు. వివరాల్లోకి వెళితే... బర్కత్‌పుర ప్రాంతానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ విజయ్ మోహన్ ఆయన సతీమణి స్మిత మంగళవారం జూబ్లీహిల్స్‌లోని విజయ్ దేవరకొండ నివాసానికి వెళ్లారు.అక్కడ ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి తాము నిర్వహించే దేవి నవరాత్రి వేడుకలకు తప్పకుండా హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ మోహన్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం బర్కత్‌పురలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తాము అని అన్నారు.తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి విశేష పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి అని తెలిపారు.ఈ వేడుకలకు విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా వస్తే, ఉత్సవాలకు కొత్త శోభ వస్తుంది అని తెలిపారు. ఈ ఆహ్వానంపై విజయ్ దేవరకొండ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# సారధి పోర్టల్ సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

- ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్..
- తిమ్మాపూర్ ఆర్టిఏ కార్యాలయంలో సారధి పోర్టల్ సేవలు ప్రారంభం..
- సారధి పోర్టల్ ద్వారా పొందిన మొట్టమొదటి లర్నింగ్ లైసెన్స్ అందజేత..



**తొలి అక్షరం/తిమ్మాపూర్,సెప్టెంబర్23:** ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సారథి పోర్టల్ సేవలను కరీంనగర్ జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని ఆర్టిఏ నెంబర్ పడాల రాహుల్ పేర్కొన్నారు. సారథి పోర్టల్ ద్వారా అత్యుత్తమైన సేవలు అందుతాయని, ప్రజలు వీటిని వినియోగించుకోవాలని సూచించారు. మంగళవారం తిమ్మాపూర్ లోని ఆర్టిఏ కార్యాలయంలో సారధి పోర్టల్ ద్వారా మొట్టమొదటిసారి పొందిన లర్నింగ్ లైసెన్స్ ను మెంబర్ పడాల రాహుల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ ఇప్పటివరకు లర్నింగ్ లైసెన్సులు పర్మినెంట్ లైసెన్సులు ఇతర లైసెన్స్ లో స్లాట్ బుకింగ్ లు టీజీ ట్రాన్స్పోర్టు వెబ్సైట్ ద్వారా జరిగేవని పేర్కొన్నారు. ప్రస్తుతం సారథి పోర్టల్ ద్వారా లర్నింగ్ లైసెన్సులు పర్మినెంట్ లైసెన్సులు ఇతర లైసెన్సులకు సంబంధించి సారథి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. http://sarathi.parivahan.gov.in/sarathiservicesలో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. లైసెన్సుదారుడు ఇతర రాష్ట్రాల్లో నివాసం ఉండి ఉద్యోగరీత్యా, ఇతర కారణాల దృష్ట్యా తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఆ వ్యక్తి డైరెక్ట్ గా సారథి పోర్టల్ ద్వారా చిరునామా మార్పు గురించి ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకొని సేవలను పొందవచ్చని పడాల రాహుల్ పేర్కొన్నారు. గతంలో ఆ లైసెన్స్ దారుడు సంబంధిత ఆర్టీవో ఆఫీస్ నుంచి లైసెన్సులకు సంబంధించిన ఎన్వోసీ తీసుకురావాల్సిన అవసరం ఉండేదన్నారు. సారథి పోర్టల్ సేవల వల్ల ఎటువంటి ఎన్ఓసి తీసుకురావాల్సిన అవసరం లేకుండానే సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా కొత్తగా లర్నింగ్ లైసెన్సు తీసుకునేవారు స్లాట్ బుక్ చేసుకునే సమయంలో సంబంధిత డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసిన తర్వాత విధిగా ఐదు నిమిషాల నిడివిగల రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనల వీడియోను చూడాలని, ట్రాఫిక్ నిబంధన పై అవగాహన పెంపొందించుకోవాలని రాహుల్ సూచించారు. లర్నింగ్ లైసెన్సులు తీసుకునే వారు తప్పకుండా రోడ్డు భద్రత సంబంధించిన నిబంధనలపై కచ్చితంగా అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. తిమ్మాపూర్ ఆర్టిఏ కార్యాలయంలో ఈరోజు సారథి పోర్టల్ సేవలు ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ రవికుమార్ ఆర్టిఏ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే నాయకులుగా ఎదుగాలి

- బిఆర్ఎస్వి జిల్లా ఇంచార్జి నాయకులు




**తొలి అక్షరం/చిట్యాల సెప్టెంబర్ 23:** చిట్యాల మండలంలోని జుకల్ BNR పక్షన్ హాల్‌లో బి.ఆర్.యస్.వి చిట్యాల మండల నాయకులు గుర్రం సుశ్రీత్, పుట్టపాక నర్సింహా గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన బి.ఆర్.యస్.వి జిల్లా సీనియర్ నాయకులు సెగ్గం దినేష్, భూపాలపల్లి మండల అధ్యక్షులు అమృత అశోక్, జిల్లా నాయకులు, కొల్లోజు దిలీప్ కుమార్ గార్లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర లో ఎక్కడ చూసిన ఏ జిల్లాలో చూసిన కేసిఆర్ చేసిన అభివృద్ధి కనబడుతుందని ప్రతి ఒక్క జిల్లాలో చూసిన విద్యా వ్యవస్థను పెంపొందించిన గణిత మన కేసీఆర్ గారిని అలాగే జిల్లాలో ఉన్నటువంటి మెడికల్ కాలేజ్ , డిగ్రీ కాలేజ్ ,ఐటిఐ కాలేజ్ , జూనియర్ కాలేజీ ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్క మండ లంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్, గురుకులాలు, భూపాలపల్లిని విద్యా వ్యవస్థలో ముందునుంచి ఉన్నటువంటి ఘనత మన నాయకుడు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు రాష్ట్రంలో విద్యా సంస్థకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటని మన జిల్లాలో చూసుకున్నట్లయితే ఇప్పుడు జరుగుతున్నటువంటి విద్యా వ్యవస్థలోని సమస్యలను తీర్చాలంటే ప్రతి ఒక్క విద్యార్థి బి ఆర్ ఎస్ వి జెండా చేతుల పట్టాలని సూచించారు.జిల్లా నాయకులు దేవేందర్ యాదవ్, బానోతు మహేశ్వర్ ,ఎర్రవెల్లి ప్రశాంత్, యాదవ్ ,భూక్య హరీష్, రాజు చిట్యాల మండలం విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఘనంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవం...






**తొలి అక్షరం/హుజురాబాద్, సెప్టెంబర్23:** పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులను యోగా సమితి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జనార్దన శర్మ మాట్లాడుతూ, భారతీయ సనాతన వైద్య విధానమైన ఆయుర్వేదం సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందని, దీనివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి జయంతి రోజున ఈ కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు.పతంజలి యోగా సమితి అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆయుర్వేదం గొప్పతనాన్ని ప్రజలు గుర్తించారని, అందుకే తిరిగి ఆయుర్వేద చికిత్సల వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. ఆయుర్వేద మందులతో అనేక రకాల వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయుర్వేద వైద్యులు మీనాక్షి, చల్లురి శ్రీధర్, రవీందర్ రెడ్డి, జ్యోతి, రమేష్ రెడ్డి, రామ్ ప్రసాద్, అనిల్, వెంపటి సదానందం, ప్రభాకర్, శశిధర్, పవన్, రాధాకృష్ణ, చందు, వేణు, శ్రీనివాస్, వాసు, శ్రీరామ్ రెడ్డి, ప్రశాంత్, నవీన్ రెడ్డిలతో పాటు పతంజలి యోగా సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులను ఘనంగా సత్కరించారు.

# దేశం కోసం.. ధర్మం కోసం భావితరాల భవిష్యత్తు కోసం..

# జీఎస్టీ తగ్గింపు మోడీ దీపావళి కానుక..

**సీఎం రేవంత్ మాటలు అవగాహన లేనివి..**

**దీనివల్ల రాష్ట్రాలకు లాభమే తప్ప నష్టం లేదు..**

**జిఎస్టి ఫలాలను జనంలోకి తీసుకువెళ్తాం..**

**యూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో అందిస్తానాల్లో పోటీ..**

**రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ పీఠం మాదే..**

**బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్.**

**మీడియా సమావేశంలో షాద్ నగర్ బిజెపి నేతలు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, అందే బాబయ్య, హరి భూషణ్ తదితరులు**








**తొలి అక్షరం/షాద్ నగర్ సెప్టెంబర్ 23:** దేశం కోసం.. ధర్మం కోసం.. నిరంతరం శ్రమించే ప్రధానమంత్రి మోదీ జీఎస్టీ తగ్గింపును భారతదేశ ప్రజలకు, తెలంగాణ ప్రజలకు దీపావళి కానుకగా అందిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్ అన్నారు. "నెక్స్ట్ జనరేషన్ జిఎస్టి సంస్కరణలపై" పట్టణంలోని అందే బాబయ్య కాంప్లెక్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణల మీద ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని పెను మార్పులు చేసిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. దీనివల్ల సామాన్య మధ్య తరగతి వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా నిరుపేదలను, సామాన్యులను ఇబ్బంది పెట్టే వైద్యరంగంలో వైద్య బీమా పై జిఎస్టి పూర్తిగా ఎత్తివేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యమైన ఔషధాలు, వైద్య సామాగ్రి మీద కూడా జిఎస్టి ఐదు శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. ఈ జీఎస్టీ ల కారణంగా సామాన్యుల ఆదాయంలో 20% ఆదా జరుగుతుందని స్పష్టం చేశారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నదని, అయితే 2017 లో జీఎస్టీ తీసుకురావడం వల్ల ఆర్థిక పరిస్థితిని మేరుగుపరిచి 10వ స్థానంలో ఉన్న దేశాన్ని నాలుగో స్థానంలోకి ఆర్థికంగా తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం దేశ ఆర్థిక ఆదాయం గత 7 లక్షల కోట్ల నుండి 22లక్షల కోట్లకు పెరిగిందని, ఈ మెరుగైన స్థితిని గుర్తించి నాలుగు స్లాబ్ లలో జిఎస్టిని తగ్గించడం జరిగిందన్నారు. 28 శాతం ఉన్న జీఎస్టీని 12 శాతానికి, 12 శాతం ఉన్నదానిని 5% మార్చడం జరిగిందన్నారు. దీనివల్ల రైతులకు, నిరుపేదలకు ఎంతో న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. టీవీలు, ద్విచక్ర వాహనాలతో పాటు సామాన్యులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు మీద జిఎస్టి భారం తగ్గుతుందని, ఆర్థిక వ్యవస్థలోను దేశం త్వరలో మూడవ స్థానానికి చేరుకుంటుందని అన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయం ఎక్కడా దుర్వినియోగం కాలేదని షాద్ నగర్ తో సహా పలుచోట్ల అత్యధిక రైల్వే స్టేషన్లు, జాతీయ రహదారులు, వందే భారత్ వంటి రైళ్ల సదుపాయం వీటి ద్వారానే అంది వచ్చిందని గుర్తు చేశారు. అదేవిధంగా వైద్య, విద్య వ్యవస్థలకు కూడా ఎంతో మేలు జరిగిందని ఆయా రంగాల్లో ఎన్నో నూతన విశ్వవిద్యాలయాలు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. **దేశం ప్రశాంతంగా ఉంది..** ప్రతిపక్షాలు విమర్శించినట్లు దేశంలో ఎలాంటి వివాదాలు లేవని, అంతా ప్రశాంతంగా ఉందని ఆయన అన్నారు. మూడు కోట్ల జనాభా ఉన్న తమ దేశాన్ని అక్కడ నేపాల్ రక్షించుకోలేకపోతుందని, కానీ 140 కోట్ల జనాభా ఉన్న భారతావని మోదీ రక్షణలో పూర్తి సురక్షితంగా ఉందని పేర్కొన్నారు. కొన్ని దేశాల్లో గోధుమపిండి కోసం గొడవలు జరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం పథకాల మీద దృష్టి పెడుతుందని ప్రతి పథకం కూడా నిజమైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో లబ్ధిదారులకు అందే ప్రతి 20 రూపాయల్లో నాలుగు రూపాయలు మాత్రమే అందుతుందని రాజీవ్ గాంధీ చెప్పారని, బిజెపి పాలలో మాత్రం ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల వద్దకే చేరుతుందని అన్నారు. భారతదేశం ప్రపంచ దేశాలకు విశ్వ గురువుగా ఎదుగుతుందని అన్నారు. అందుకే గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి జరుగుతున్న అభివృద్ధి గురించి, జీఎస్టీ భారం తగ్గడం వల్ల వనగూరుతున్న ప్రయోజనాల గురించి వివరిస్తామని స్పష్టం చేశారు. **ముఖ్యమంత్రివి గాలి మాటలు..** భారతీయ జనతా పార్టీపై, కేంద్ర ప్రభుత్వ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాలి మాటలు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి ?7,000 కోట్ల ఆర్థిక భారం పడుతుందని సీఎం చెప్తున్నారు అని, కానీ ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో చెప్పడం లేదని అన్నారు. జిఎస్టి ఆలోచన గత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనిని, బిజెపి దానిని అమలులోకి తెచ్చిందని గుర్తు చేశారు. యూరియా విషయంలోనూ కేంద్ర ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదని, ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం అని అన్నారు. ఈవిడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని పదవులకు అన్నిచోట్ల పోటీ చేస్తుందని అన్నారు. రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని అన్నారు. స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని అన్నారు. నేతలు శ్రీ వర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, డాక్టర్ విజయకుమార్, కక్కునూరు వెంకటేష్ గుప్త, దేపల్లి అశోక్ గౌడ్, హరి భూషణ్ పటేల్, మల్చలం మురళి, శ్యాంసుందర్ రెడ్డి, మోహన్ సింగ్, చెట్ల వెంకటేష్, రిషికేష్, అమడపురం నరసింహ గౌడ్, ప్రశాంత్, దిడ్డి గోపాల్, ఇస్నాటి శ్రీనివాస్, కల్వ యాదగిరి, సుధాకర్ అప్ప, నరసింహ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సూరత్‌లో ఘనంగా శారదీయ నవరాత్రి ఉత్సవాలు






**• 45 ఏళ్ల సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న భవనారుషి యువక మండలి**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి సూరత్(పి.సైదులు), సెప్టెంబర్23:** గుజరాత్‌లోని సూరత్ నగరంలో శారదీయ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ శీతలమాత ఆలయ ట్రస్ట్ మరియు భావనారుషి యువక మండలి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలు, దశాబ్దాలుగా కొనసాగుతున్న సాంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. **కలశయాత్రతో వైభవంగా ప్రారంభం:** ఉత్సవాల ప్రారంభాన్ని సూచిస్తూ మొదటి రోజు నిర్వహించిన కలశయాత్ర భక్తిమయ వాతావరణంలో సాగింది. సహజానంద్ సొసైటీ నుండి శ్రీ శీతలమాత ఆలయం వరకు ఈ యాత్ర కన్నుల పండువగా జరిగింది. మహిళలు భక్తిశ్రద్ధలతో తలపై కలశాలు మోయగా, చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులందరూ అమ్మవారి కీర్తనలు ఆలపిస్తూ, డప్పు వాయిద్యాల నడుమ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శోభాయాత్ర అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారిని ఆలయంలో ఘనంగా ప్రతిష్టించారు. **గత 45 ఏళ్ళుగా నిరంతరాయంగా కొనసాగుతున్న సంప్రదాయం:** ఈ నవరాత్రి ఉత్సవాలకు ఘనమైన చరిత్ర ఉంది. గత 45 సంవత్సరాలుగా ఎటువంటి ఆటంకాలు లేకుండా ఈ వేడుకలను ప్రముఖులు శ్రీమల్ల గణేష్ రాజయ్య, సెక్రటరీ ఎలుగం శ్రీనివాస్ వీరయ్య, క్యాషియర్ అదేం అంబదాస్ నందేవ్ లు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. తొలినాళ్లలో అంజనా టెనమెంట్ నుంచి డుంబాల్ – మార్కండేశ్వర్ మందిరం – ప్రతాప్ నగర్ మీదుగా అమ్మవారిని శీతలమాత ఆలయంలోకి తీసుకువచ్చి ప్రతిష్టించేవారు. అదే పరంపరను నేటికీ కొనసాగిస్తూ, ప్రస్తుతం సహజానంద్ అంబేమాత ఆలయం నుండి మార్కండేశ్వర్ మందిరం మీదుగా ఊరేగింపును నిర్వహిస్తున్నారు. **నవ రాత్రులు – నవ అలంకారాలు:** దేవీ నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు ఆలయ ప్రాంగణం మొత్తం పండుగ శోభను సంతరించుకుంటుంది. ప్రతిరోజూ అమ్మవారిని విభిన్న రూపాల్లో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తారు. సాయంత్రం వేళల్లో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. ఈ వేడుకల్లో మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకుంటున్నారు. విజయదశమి రోజున ఉత్సవాలు తారాస్థాయికి చేరుకుంటాయి. ఆ రోజున భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం అమ్మవారికి అలంకరించిన వస్త్రాలను వేలం వేయడం ఇక్కడి ఆనవాయితీ. ఈ వేలంపాటలో భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు. ఈ ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులు మాట్లాడుతూ...గత 45 ఏళ్లుగా ఈ ఉత్సవాన్ని నిరాటంకంగా కొనసాగించడం మాకు గర్వకారణం. ఇది మన సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనం అని వారు తెలిపారు. కలశయాత్రలో పాల్గొన్న మహిళలు అమ్మవారి కలశయాత్రలో పాల్గొనడం మా పూర్వజన్మ సుకృతం. అమ్మవారి ఆశీస్సులతో మా కుటుంబాలు సుఖసంతోషాలతో ఉంటాయి అని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. యువత మాట్లాడుతూ...ఈ ఉత్సవాల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకునే అవకాశం కలుగుతోంది అని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు కేవలం పూజలకే పరిమితం కాకుండా, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించే ఒక గొప్ప వేదికగా నిలుస్తున్నాయని భక్తులు అభిప్రాయపడ్డారు.





## నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 23:** మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్. పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి,మాజీ మంత్రి, ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,నూకల అభినవ్ రెడ్డి,కుడితి మహేందర్ రెడ్డి, నాగూర్ల వెంకటేశ్వర్లు, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, కొంపెల్లి శ్రీధర్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి, అంబరీష,ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను, అల్లూరి కిషోర్ వర్మ,నెహ్రూ నాయక్,అఫ్జల్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి, రామగాని లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూకల నరేష్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణకు హాజరైన బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి

**రాష్ట్ర యూత్ నాయకులు గుగులోతు రవి నాయక్**



**తొలి అక్షరం/మహబూబాబాద్, 23 మరిపెడ:** మండలం పురుషోత్తమాయగూడెంలోదివంగత నేత, రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి సంవత్సరికం సందర్భంగా వారి వ్యవసాయ క్షేత్రం "ఏరువాక "నందు విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా పూలమాలలు వేసి మహానేతకు నివాళులు అర్పించిన జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి , రాష్ట్ర యూత్ నాయకులు గుగులోత్ రవి నాయక్, సీనియర్ నాయకులు రాజునాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ రాము నాయక్, యూత్ అధ్యక్షులు బానోత్ రమేష్, సోషల్ మీడియా ఇంచార్జి మాలోత్ సూర్య నాయక్, తదితరులు పాల్గొనారు.

## జాగ్రత్తలు తీసుకుంటూ దేవీ నవరాత్రులు జరుపుకుందాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**తొలి అక్షరం/హన్మకొండ సెప్టెంబర్ 23:** దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పని సరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వేడుకలు జరిగే అన్ని ప్రాంతాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాల ని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని దుర్గామాత విగ్రహాలను జియో ట్యాగ్ చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ ఇళ్ల ముందు బతుకమ్మ ఆడతారు కాబట్టి బహిరంగ ప్రదేశాలు అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్ల ను చేయాలని సీపీ ఆదేశించారు.

# మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా ఇవ్వాలి



- ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది.
- పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు.
- సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది.
- రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

**తొలి అక్షరం, ములుగు సెప్టెంబర్ 23:** ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 27 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గార్లకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్, మహబూబాబాద్, వరంగల్ పార్లమెంటు సభ్యులు పోరిక బాలరాం నాయక్, డా. కడియం కావ్య , ఎమ్మెల్సీలు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. హెలిపాడ్ నుండి కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో ముఖ్య మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం గద్దెల వద్దకు సీఎం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి, శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేడారంలో గిరిజన సంక్షేమ శాఖ, దేవాదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలోరాష్ట్ర మంత్రులు, సీనియర్ అదికారులు, పూజారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు సీఎం తెలుసుకున్నారు. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో పూజారులు, ఆదివాసీ సంఘాలు ఏకీభవించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించానాని, ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం ఉందనీ అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశాం అని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములయిన వారి జన్మ ధన్యమవుతుందనీ తెలిపారు. ఇలాంటి అవకాశం ఈ జన్మకు



దక్కిన వరం లాంటిది....ఆదాయం ఆశించి కాదు%ా% భక్తితో పనిచేయాలని సూచించారు. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పనిచేయాలన్నారు. జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగునీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైనచోట చెక్ డ్యామ్ లు నిర్మించాలని, రాబోయే వంద రోజులు సమ్మక్క సారలమ్మ మాలధారణ చేసినట్లుగా నిష్ఠతో పనిచేయాలన్నారు. నిధులు గ్రీన్ చానల్ లో విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. పనులు పూర్తి చేయించుకునే బాధ్యత మీపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు విచ్చేయు భక్తులకు మరింత సౌకర్య వంతంగా ప్రభుత్వ పక్షాన కల్పించాలనే ధ్యేయంతో, గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకుని సమ్మక్క సారమ్మల గద్దెలు ప్రాంగణ మరియు పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకునే, వారిని భాగస్వాములను చేస్తూ ఆలయ అభివృద్ధి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, ఈ జాతర తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ తల్లులని, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మవార్లను సందర్శిస్తున్నాన ని, ఫిబ్రవరి 6, 2023 న ఈ గడ్డమీద నుంచే పాదయాత్ర మొదలుపెట్టా నని, సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించి, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం అని వివరించారు సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో మీ అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడికి వచ్చాం అన్నారు. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం అన్నారు. ఇది డబ్బులతో కొలిచేది కాదు.. నమ్మకంతో కొలిచేదని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి ఉండాలన్నారు. మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక గొప్పతనాన్ని, గిరిజనుల పోరాట చరిత్రను ప్రతిబింబిస్తుందని, ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందేలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మేడారంలో శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెలు మరియు ప్రాంగణ పునరుద్ధరణ పనుల డీజన్లను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం కుంభమేళాకు వేలకోట్ల రూపాయలు కేటాయిస్తున్న నేపథ్యంలో మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించడానికి నిధులను కేటాయించే





విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ప్రాంగణం కూడా ఒక గొప్ప దేవాలయమని, ఈ జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర పోరాట ప్రతిమ రాచరిక మీద తిరుగుబాటు జెండా ఎగరేసిన సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హెూదా కల్పించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆసియాలోని అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళాగా అభివర్ణించే శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని పునరుద్ధరించడం కోసం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గద్దెల పునరుద్ధరణ లో భాగంగా భక్తుల విశ్వాసం నమ్మకం ఆదివాసీల ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా , జాతర ప్రాశస్త్యం అనేక శతాబ్దాలు గుర్తిండి పోయేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. వనదేవతల ప్రాంగణాన్ని పూర్తిగా గ్రానైట్ రాయి తో నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ చరిత్ర 13వ శతాబ్దంలో మొదలైందని మరో వెయ్యి సంవత్సరాలు జాతర వైభోగం, ఆదివాసి సాంప్రదాయాలు , గుర్తుండేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. గతంలో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరను అధికారికంగా నిర్వహించే అవకాశం ఇవ్వాలని కోరుకోవడం జరిగిందని అదే మాదిరిగా నా కోరికను తీరుస్తూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగి జాతరను అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరమే మేడారం ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని స్వయంగా ముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందని అదే మాదిరిగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారని వెంటనే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మ ఆసీసుల ద్వారా సకల జనులు బాగుంటారని అన్నారు. ప్రజా పాలన రావాలని ముఖ్యమంత్రి మేడారం ప్రాంతం నుంచి పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని తల్లుల ఆశీర్వాదంతోనే ప్రజా పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని అదే విధంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి కి తల్లుల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. వెయ్యేళ్ళ పాటు పటిష్టమైన రీతిలో ఉండేలా నిర్మాణం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గద్దెల విస్తరణ విషయంలో అనేక అపోహలు ఉన్న నేపథ్యంలో నిర్మాణం ఏ విధంగా జరగాలని, ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడికి రావడం అనేది చాలా సంతోషంగా ఉందని తల్లుల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం వర్ధిల్లాలని అన్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాలకు ముఖ్యమంత్రి గారు హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బ న్ వ రా జు సారయ్య, శాసన సభ్యులుడా. తెల్లం వెంకట రావు, బాలు నాయక్, కడియం శ్రీహరి, డా. మురళి నాయక్ , రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, వెడ్మా బొజ్జు, తెలంగాణ అటవి అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పొదెం వీరయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఏటూరు నాగారం ఎఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఓ వీరస్వామి, జిల్లా అధికారులు, పూజారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలి



**గీత వృత్తి చేస్తూ సహజ మరణం పొందిన గీత కార్మికుడికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చేల గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలి**

**నందనంలో నీరా, తాటి ఉత్పత్తుల ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలి**

**కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత వృత్తి చేస్తూ సహజ మరణం పొందిన గీతా కార్మికుడి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహకారం అందించే గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. తేదీ. 23.09. 2025 మంగళవారం రోజున యాదగిరిగుట్ట పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం ఆరవ మండల మహాసభ మండల అధ్యక్షులు కోల వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన



జరిగింది. ఇట్టి మహాసభలో పాల్గొన్న జయరాములు మాట్లాడుతూ చేతివృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిని కల్లుగీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితులలో తమ కుటుంబాల పోషణ కోసం చేస్తున్నారని గడిచిన ప్రభుత్వాలు ఎన్ని మారినా గీతన్నల తల రాతలు మాత్రం మారుటలేదని ప్రభుత్వాలకు గీత కార్మికుల సంక్షేమాన్ని వృత్తిని ఆధునికరించాలని చిత్తశుద్ధి లేకపోవడం వల్ల గౌడగీత కార్మిక కుటుంబాలు చాలా దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని భవిష్యత్తులో వారంతా అమరుల స్ఫూర్తితో చైతన్యమై ప్రభుత్వాలు మెడల్వంచే ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉన్నదని అందుకు కల్లు గీత కార్మిక సోదరులంతా పెద్ద ఎత్తున కదలాలని పిలుపునిచ్చారు. ఈ మహసభలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లాలో వృత్తి చేస్తున్న గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచనాలు అందించాలని. జిల్లాలో పెండింగ్లో ఉన్న గీత కార్మికులకు ఇవ్వవలసిన ఎక్సగ్రేషియాలకు నిధులు విడుదల చేసి బాధితులకు అందించాలని. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయిస్తూ నీటి వసతి కల్పించాలని. వృద్ధాప్య పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వాలని. ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్, ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, మారగోని శ్రీరామ్మూర్తి గౌడ్, జిల్లా నాయకులు గంధమల్ల ఉపేందర్ గౌడ్, సీస కృష్ణ గౌడ్, గొట్టిపర్తి బాలరాజు గౌడ్, సంఘం నాయకులు మిట్ట వెంకటయ్య గౌడ్, సుదగాని శ్రీనివాస్ గౌడ్, బత్తిని ముత్యాలు గౌడ్, కారింగుల కృష్ణయ్యా గౌడ్, కోరుకొప్పుల కృష్ణస్వామి, గాజుల రఘుపతి, బండపల్లి చిన్నస్వామి, కానుగు భరత్, మాటూరి బాలయ్య, బుడిగే సత్తయ్య, నీల కిష్టయ్య, ఆరె రాజు, సుడగాని నగేష్, కోల మల్లేష్, పుట్టపోశెట్టి, ఆరె పరమేశు ,దూసరి వెంకటేష్, మాటూరు యాదగిరి, గడ్డమీది సాయిలు, గడ్డమీది మధు, బబ్బురి శ్రీను, మాటురి నరసింహ, మిట్ట వీరేశం, గాజుల శివయ్య, శిఖ వెంకటయ్య, దూసెట్టి బాలరాజు, కోల మైసయ్య, బందారపు మల్లేశా, దూసరి గణేష్, దుద్ధుర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# కొల్లూరులో దుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో మంగళవారం రెండవ రోజున దేవీ నవరాత్సవాలు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించిన కార్యక్రమంలో పూజారి కృష్ణయ్య పంతులు శనిగరం వెంకటేష్-విజయలక్ష్మి దంపతులు , పత్రికా విలేఖరి కొంతం సిద్ధార్థ గౌడ్- ధనలక్ష్మి దంపతులు మరియు భక్తులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# పంట కోత ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమం

**తొలి అక్షరం/యాడికి, సెప్టెంబర్ 23 :-** యాడికి మండలం రైతు సేవా కేంద్రంలో పంటకోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా రైతు సేవ కేంద్రాలలో పనిచేసే సిబ్బందికి పంటకోత ప్రయోగాల యొక్క ప్రాముఖ్యత, విధానాలు కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగింది. పంట కోత ప్రయోగాలు నిర్వహించేట ప్పుడు ముందుగానే ఉన్నతాధికారులకు తెలియజేయాలని దిగుబడి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని అలా చేయని పక్షంలో ఆ గ్రామాలకు వచ్చే ఇన్పుట్ సబ్సిడీ మరియు ఇన్సూరెన్స్ లలో సమస్యలు తలెత్తుతాయని అందువల్ల పంటకోత ప్రయోగాల నిర్వహణలో తప్పనిసరి జాగ్రత్తలు తీసుకొని చేయాలని చెప్పడం జరిగింది. అలాగే వ్యవసాయ పథకాలలో పురోగతి పంట నమోదు ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని ప్రతి సర్వే నెంబర్లను పంట వేసి ఉన్న లేక బీడు భూములైన ప్రతీ రికార్డు ఆన్లైన్లో వచ్చేలాగా చూసుకోవాలని చెప్పడం జరిగింది.